# నీవు ఒక్కడవే ఒంటిగా నిలుచుందువు

## You will Stand Alone

**మొదటి అంశము:** క్రైస్తవులు ఇప్పుడు క్రీస్తు శరీరమునందు "వ్యక్తిగతముగా ఒకరికొకరు సభ్యులై" యున్నప్పటికి తీర్పుదినము నందు యేసుక్రీస్తు యెదుట ఒంటిగా నిలబడుటకు సిద్ధపడవలెను అని చూపించుట.

**లేఖనము** : మత్తయి 25:31-46.

## ఉపమానము చదువుట కొరకైన చారిత్రక విశ్లేషణ

నాల్గవభాగము, రెండపాఠము చూడుము

## పాఠము

తీర్పుదినమునందు ప్రతి సంఘసభ్యుడు ఒంటిగా నిలుచుండును. అపొస్తలుడైన పౌలు ''కొరింథీలోనున్న దేవుని సంఘమునకును, అకయ యందంతటనున్న పరిశుద్ధులందరికిని శుభమని చెప్పి వ్రాయునది'' అని ఈ క్రింది ప్రకటన చేసెను. (2 కొరింథీ. 1:1).

*ఎందుకనగా తాను జరిగించిన క్రియలచొప్పున, అవి మంచివైనను సరే చెడ్డవైనను సరే, దేహముతో జరిగించిన వాటి ఫలమును ప్రతివాడును పొందునట్లును మనమందర మును క్రీస్తు న్యాయపీఠము ఎదుట ప్రత్యక్షము కావలయును. 2 కొరింథీ. 5:10.*

వరుడు (యేసు) రాకముందు వధువు (సంఘము) సంపూర్ణముగా సిద్ధపడి యుండును (మత్తయి 25:1 ప్రకటన 19:7). సంఘమునందు బలహీనులైన వారు బలముగలవారిగా తయారగుట ఒకవిధమైన సిద్ధపాటైయున్నది. అయితే, మన మందరము ఒంటిగా ఆ దినమునందు నిలచుందుము గనుక ప్రతి క్రైస్తవుడు సక్రమముగా అలంకరించుకొనవలెను (మత్తయి 22:11-13). నేడు ప్రతి క్రైస్తవుడు పరిశుద్ధపరచబడు తమ ప్రక్రియచే ఆ గొప్ప సందర్భము కొరకు తమ్మును అలంకరించు కొనుచు సిద్ధపడుచునుండవలెను - "ప్రకాశములును నిర్మలములునైన సన్నపు నార బట్టలు ఆమెకియ్యబడెను. అవి పరిశుద్ధుల నీతిక్రియలు" (ప్రకటన 19:8). ఈ పనులలో ఒకటి యేమైయున్నదనగా, ప్రతి ఒక్కరు వ్యక్తిగతముగా ఒంటిగా నిలుచుండుటకు ప్రతి క్రైస్తవుడు సిద్ధపడుటకు గుంపుగానున్న క్రీస్తు శరీరమునందు పని చేయుటైయున్నది (రోమా 12:4-8). ఇది పరస్పర విరుద్ధభావనలుగా అనిపించ వచ్చును, కాని మనలో "దేవుడు ఆజ్ఞాపించిన వాటిని సంఘము చేయుచున్నంతకాలము నాయొక్క తీర్పు భద్రమైయున్నది" అని భావించుటకు మొగ్గియున్న మనలో కొందరు ఈ భావనను సత్యముగా అంగీకరించ వలసిన అవసరమున్నది. నేడు ప్రతి క్రైస్తవుడు ఈలాగుండవలెను.

*ఒకని భారములనొకడు భరించి, ఈలాగు క్రీస్తు నియమమును పూర్తిగా నెరవేర్చుడి. గలతీ. 6:2.*

*కాగా బలవంతులమైన మనము, మనలను మనమే సంతోషపరచుకొనక, బలహీనుల దౌర్బల్యములను భరించుటకు బద్ధులమైయున్నాము. రోమా 15:1.*

*సహోదరులారా, మేము మీకు బోధించునది ఏమనగా, - అక్రమముగా నడచుకొను వారికి బుద్ధిచెప్పుడి, ధైర్యము చెడినవారిని ధైర్యపరచుడి, బలహీనులకు ఊతమియ్యుడి, అందరి యెడల దీర్ఘశాంతముగలవారై యుండుడి." 1 థెస్స. 5:14*

*ప్రియులారా, మీరు విశ్వసించు అతి పరిశుద్ధమైన దానిమీద మిమ్మును మీరు కట్టుకొనుచు, పరిశుద్ధాత్మలో ప్రార్థనచేయుచు, నిత్యజీవార్థమైన మన ప్రభువగు యేసు క్రీస్తు కనికరముకొరకు కనిపెట్టుచు, దేవుని ప్రేమలో నిలుచునట్లు కాచుకొని యుండుడి. సందేహపడువారిమీద కనికరము చూపుడి. అగ్నిలో నుండి లాగినట్టు కొందరిని రక్షించుడి, శరీరసంబంధమైన వారి అపవిత్ర ప్రవర్తనకు ఏమాత్రము నొప్పుకొనక దానిని అసహ్యించు కొనుచు భయముతో కొందరిని కరుణించుడి. యూదా 20-23..*

ఈ వ్యాయామములు బలవంతులను మరియు బలహీనులను ఇద్దరిని తీర్పు దినము నందు ఒంటిగా నిలచుండుటకు ప్రతివానిని సిద్ధపరచునట్లు సహాయము చేయుటకై యున్నవి. తమ లేదా మన "నీతిక్రియలు" చేయుట కొరకు బలహీనులకు బలవంతుల అవసరముయున్నది; అలాగే బలవంతులకు బలహీనుల అవసరత యున్నది, రోమా 14:1-13 చూడుము. క్రీస్తు శరీరముగా పనిచేయుచున్న క్రీస్తు సంఘము తనకు తానుగా తీర్పుకొరకు సిద్ధపడుచుండగా మనము ఒంటరిగా లేమను భావముతో సంఘము వ్యవస్థీకరించబడెను (ఎఫెసీ. 4:14-16).

మన యొక్క ఆత్మసంబంధమైన ప్రతిస్థాయియందు మన బలహీనతలలో సహాయం చేయుటకు "క్రీస్తునందు" ఆత్మసంబంధమైన ఆశీర్వాదములను దేవుడు వుంచెను. క్రీస్తునందున్న చంటిబిడ్డలు పెద్దవారైన క్రైస్తవులపై ఆధారపడుదురు (1 కొరింథీ. 3:1,2; 4:14-16; హెబ్రీ. 13:7). వయస్సు రీత్యా యవ్వనస్థులైనవారు పెద్దవారి యొక్క జ్ఞానమును పరిగణనలోనికి తీసుకోవలెను (తీతు. 2:3-5; 1 పేతురు 5:5). ఆత్మసంబంధమైన నాయకులుగా పరిపక్వతచెందిన సంఘపెద్దల యందు దేవునిచే సంఘము నడిపించబడుచున్నది (అపొ. కార్య. 14:23; 1 తిమోతి 3:1-7; తీతు 1:5-9; 1 పేతురు 5:1-4). సంఘసభ్యులు కేవలము ఆకర్షణీయమైన ప్రసంగాలచే మరియు సహవాస కార్యక్రమాలచే ఆ దినమునందు ఒంటిగా నిలబడుటకు సిద్ధము చేయబడరు (1 కొరింథీ. 2:4,5). ప్రతి స్థానిక సంఘమునందును అభ్యాసన కార్యక్రమము వుండవలెను. దేవుడు మానవులను నేర్చుకొనువానిగా సృజించెను. ఈ అభ్యాసనా కార్యక్రమము మరియు నేర్చుకొను పద్ధతి దేవుడు యేర్పరచిన విధముగానుండవలెను. తెలిసికొనుట, యెరుగుట (cognitive, యాకోబు 1:21), నమ్ముట, విశ్వసించుట (affective, యాకోబు 1:2-

4) మరియు ఆలాగు ప్రవర్తించుట (behavioral, యాకోబు 2:14). పరిపక్వత చెందుచుండుట మరియు పరిపక్వత ప్రతిఒక్కరిపై, వాక్యము మరియు దేవుని జ్ఞానముపై ఆధారపడియుండును (యాకోబు 1:5). మనము తీర్పునకు సిద్ధపడుచుండగా మనము ఒంటిగాలేము.

> *ఇప్పుడైతే సీయోనను కొండకును జీవముగల దేవుని పట్టణమునకు, అనగా పరలోకపు యెరూషలేమునకును, వేవేలకొలది దేవదూతల యొద్దకును, పరలోకమందు వ్రాయ బడియున్న జ్యేష్ఠుల సంఘమునకును, వారి మహోత్సవమునకును, అందరి న్యాయా ధిపతియైన దేవుని యొద్దకును, సంపూర్ణసిద్ధి పొందిన నీతిమంతుల ఆత్మలయొద్దకును, క్రొత్తనిబంధనకును మధ్యవర్తియైన యేసు నొద్దకును హేబెలుకంటె మరి శ్రేష్ఠముగ పలుకు ప్రోక్షణ రక్తమునకును మీరువచ్చియున్నారు. హెబ్రీ. 12:22-24.*

యేసు రాజుగా మరియు రక్షకుడుగా మనకు పరిచర్యచేయుచున్నాడు (అపో. కార్య. 5:31). మనము పరిశుద్ధులముగా తీర్చబడుటలో పరిశుద్ధాత్ముడు సేవ చేయు చున్నాడు (2 థెస్స. 2:13). మన తండ్రియైన దేవుడు, దహించుఅగ్నియై యున్నాడు, అయితే విశ్వాసులైన క్రైస్తవులకు ఆయన సమాధానకర్తయైన దేవుడైయున్నాడు (హెబ్రీ. 12:29;13:20; 1 కొరింథీ. 8:6).

నేడు దైవత్వము మన కొరకు పనిచేయును మరియు క్రీస్తునందు మనలను బలపరచును (కొలొస్స. 2:9; 1 పేతురు 5:6,7). అయితే ఆ దినమునందు దేవత్వము యెదుట మనము ఒంటిగా నిలచుందుము. అప్పుడు యేసు మన యాజకుడుగా మరియు పాపపరిహారార్ధ బలిగా అక్కడ వుండడు. అయితే దేవుని చిత్తప్రకారము ఆయన మనయొక్క న్యాయాధిపతిగా నుండును (యోహాను 5:27-30). యేసుక్రీస్తు రక్తము, క్రొత్తజన్మ మరియు విశ్వాసమూలముగా నీతి మంతులుగా తీర్చబడుట అను మొదలగు వాటిని ఆధారము చేసుకొనిన సుందరమైన బోధలన్నియు ఆదినమునకు ముందు తమ లక్ష్యము నెరవేర్చినవి. నేడు, తిరిగి జన్మించిన క్రైస్తవులు తమ విశ్వా సమును బట్టి నీతిమంతుడుగా లెక్కించబడిరి, కాని ఆదినము నందు మన పరిశుద్ధత యొక్క ఫలములను బట్టి మన గృహనిర్వాహకత్వము నుండి సంపాదించిన మన సంపాద్యమును గూర్చి యేసు చర్చించుచుండును. మన పరిశుద్ధత యొక్క ఫలముల వలన మన సంపాద్యమును పొందితిమి.

మనము "స్వాతంత్ర్యము నిచ్చు నియమము"చే ఇప్పుడు తీర్చబడుదుము మరియు అప్పుడు తీర్పు తీర్చబడుదుము మరియు అది "కనికరము తీర్పును మించి అతిశయపడును" (యాకోబు 2:12,13). అయినప్పటికీ, మనము రెండవ పాఠము నుండి మన తీర్పుకొరకైన సమీకరణమును జ్ఞప్తించు కొందుము : సొంత సామర్థ్యము + తలాంతులు = సంపాద్యము (OA + T = G). ఈ సమీకరణము నందు హెచ్చు తగ్గులలో సంపూర్ణమైన స్వాతంత్ర్యము మరియు కనికరము వున్నది. మనలో ఎవ్వరు తమ సొంత సామర్థ్యము అనుమతించు దానికంటే ఎక్కువగా అడుగబడరు అయితే, ప్రతి క్రైస్తవునకు సంపాద్యము అవశ్యకమై యున్నది.

మనము తీర్పుదినమునందు ఒంటిగా నిలచుందుము గనుక భూమిపై నివసించిన మరియు నివసించు ప్రజలందరి యొక్క వాస్తవికతను ఈ క్రింద పేర్కొన్న లేఖనభాగము చిత్రీకరించును (యోహాను 5:28,29;ప్రకటన 20:11-15). యేసు ఈ క్రింద పేర్కొన్న లేఖనభాగము నందు కొన్ని ఉపమాన మరియు అలంకారికపదములను ఉపయోగించినప్పటికీ ఆయన తన ఉ పమానములయందు ఉపయోగించిన వృత్తాంతము వంటి ఇతర వృత్తాంతములు కావు. మన న్యాయాధిపతి మనలను గొఱ్ఱెలుగా మరియు మేకలుగా గుర్తించును గనుక అది అధికారపూర్వకమైన మీయొక్క, నా యొక్క దృశ్యమైయున్నది. అది యేసు తన మహిమలో వచ్చువరకు సంభవింపదు - అయితే, అది ఖచ్చితముగా సంభవించును, బైబిలు మొత్తము మరియొక మతబోధ అవ్వకపోతే తప్ప అది సంభవింపదు. క్రైస్తవులు ఈ అంశమును తొందరగ పరిష్కరించు కోవలసియున్నది మరియు అంతము వరకు దానిని చేపట్టుకొని యుండవలెను. మన సృష్టికర్తను గూర్చి మరియు మనము ఆయనయొక్క నిత్యకుమారులుగా స్వీకరించుట కొరకైన ఆయనయొక్క సంకల్పమును గూర్చినదే గదా బైబిలు? అవును క్రింద పేర్కొన్న లేఖనము ప్రపంచ చరిత్ర యొక్క ముగింపు దృశ్యమైయున్నది.

> *తన మహిమతో మనుష్యకుమారుడును ఆయనతో కూడ సమస్త దూతలును వచ్చు నప్పుడు ఆయన తన మహిమగల సింహాసనము మీద ఆసీనుడై యుండును. అప్పుడు సమస్త జనములు ఆయన యెదుట పోగుచేయ బడుదురు గొల్లవాడు మేకలలో నుండి గొఱ్ఱెలను వేరుపరచునట్లు ఆయన వారిని వేరుపరచి తన కుడివైపున గొఱ్ఱెలను ఎడమవైపున మేకలను నిలువ బెట్టును. మత్తయి 25:31-33.*

ఒకడు మేక లేదా గొఱ్ఱె ఎట్లు అవును? నేటి మేక తీర్పుదినమునందు మేకగా నుండును. నేటి గొఱ్ఱె తీర్పుదినమునందు గొఱ్ఱెగా నుండును. గొఱ్ఱె ఇతరులకు సేవ చేయుటచే యేసుక్రీస్తునకు పరిచర్యచేయును. ఇది చాలా సులువైన కార్యము. అందుచేత గొఱ్ఱెగా గుర్తించబడుటకు సిలువను ఆధారము చేసుకొనిన దేవుని యొక్క కనికరములను ప్రతిక్రైస్తవుడు అంగీకరించును మరియు ఆయన పేర్కొన్న రీతిగా దేవునిని ఆరాధించును -అప్పుడు అతడు/ఆమె ఇతర ప్రజలకు మంచిజేయును. నీవు చెప్పిన సంగతులు మేము ఎప్పుడు చేసితిమి, ఎప్పుడు చెయ్యలేదు? మేకలు మరియు గొఱ్ఱెలు అని గుర్తించబడిన రెండు గుంపులైయున్న ప్రజలచే అడుగబడిన ప్రశ్న కాకపోయి నట్లయితే ఇది ఖచ్చితముగా గొఱ్ఱెను గూర్చి మాత్రమే వివరించబడి యుండెడిది, కాని ఇది మరొక ప్రశ్నకు దారితీయుచున్నది.

ఇది ఖచ్చితముగా ఈ ప్రశ్నపై ఒక ప్రత్యేకమైన కాంతిని ప్రసరింపచేయుచున్నది. "యేసుక్రీస్తుచే ఒక క్రైస్తవుడు గొఱ్ఱెగా ఎట్లు గుర్తించబడును?" పాఠ్యభాగము నందలి లేఖనము నుండి 34-40 వచనములు దయచేసి చూడుము. ఈ క్రైస్తవుడు సందర్భము ఉత్పన్న మైనప్పుడు కేవలము మంచిపనులు చేయువాడు కాదు. అతడు లేదా ఆమె కొంతమంది దురదృష్ట వంతులైన ప్రజలయొక్క ప్రాథమిక అవసరతలను తీర్చుటకు ఒక యేర్పాటును చేసుకొనినట్లయితే, ఈ వ్యక్తి అది యెప్పుడు సంభవించునో యెరిగి యుండెడివాడు. మంచి చేయవలెనను ఉద్దేశముతో మంచి చేయు అనేకమందిలో తమ పేరులను లిఖించబడునట్లు తప్పక చేసుకొందురు. మన రహస్యములను అందరికి తెలియునట్లు మార్గమును కనుగొందుము. అయితే, యేసు గొఱ్ఱెలుగా గుర్తించిన ఈ ప్రజలు జీవితాల యొక్క ప్రత్యేకమైన స్థాయి నుండి అవసరతలోవున్న ప్రజలకు సేవచేసిరి.

"వారు యేమైయున్నారు" అను స్థాయి నుండి పనిచేసిరి. వారు "దేవుని పట్ల, మానవునిపట్ల మరియు తనపట్ల దేవుని రాజ్యపౌరుల యొక్క వైఖరిని" వృద్ధిచేసుకొనిరి. యేసు ఉపమానములులో మూడవ భాగము శీర్షిక చూడుము. యేసు తన గొఱ్ఱెలను గుర్తించుట కొరకైన రీతిని అభినందించుటకు మూడవభాగమునందు మనము పఠించిన పాఠములను ఒకసారి చదువుము. ప్రధాన గొఱ్ఱెలకాపరియైన యేసు, తన గొఱ్ఱెలను యెరుగును మరియు తన గొఱ్ఱెలు ఆయనను యెరుగును (యోహాను 10:14,15;1 పేతురు 5:4). వాస్తవమునకు, యేసు గొఱ్ఱెలుగా మనము గుర్తించబడితిమని మనము నిశ్చయము చేసుకొనవలెను మరియు ఫలితముగా ఆయన వలె మనము ఆలోచిస్తూ, అనుభూతినొందుచు మరియు ప్రవర్తిస్తూ వుండినప్పుడు మనము నిత్య జీవమును కలిగియుందుము (యోహాను 17:3).

ఇప్పుడు మనము యేసు తన మహిమగల సింహాసనము మీద కూర్చుండి యుంటుండగా ఆయన యెదుట మనలో ప్రతి ఒక్కరము ఆ జనసమూహముల మధ్యన నిలచున్నామని ఊహించుదము. మనము అప్పుడే యేసుచే గొఱ్ఱెగా గుర్తించ బడితిమి. బహుమానముగా మనమేమి ఎదురుచూస్తాము? ఆయన వాస్తవానికి మనతో చెప్పనది ఈలాగున వుండును, "లోకము పుట్టినది మొదలుకొని మీకొరకు సిద్ధ పరచబడిన రాజ్యమును స్వతంత్రించుకొనుడి" మత్తయి 25:34. యేసు భూమిపై నున్నప్పుడు తన శిష్యులకు వాస్తవముగా ఈలాగున చెప్పెను, "చిన్నమందా భయ పడకుడి, మీకు రాజ్యము అనుగ్రహించుటకు మీ తండ్రికి ఇష్టమైయున్నది" (లూకా 12:32). క్రైస్తవుల కొరకైన స్వాస్థ్యము గొఱ్ఱెలగుటకు మరియు గొఱ్ఱెగా కొనసాగుటకు మన ప్రధానమైన ప్రేరణైయున్నది. మన స్వాస్థ్యమును గూర్చిన వాస్తవికతయందు మనము విశ్వాసమును కలిగియుండకపోతే మన పాఠ్యభాగము నందు ఆయన పేర్కొన్న రీతిగా యేసును ఎన్నడు మనము సేవించకుండ వుందుము. ప్రకటన 21:7; ఎఫెసీ.1:13,14. ప్రేరేపించు విశ్వాసమును వృద్ధి చేసుకొనుటకు క్రైస్తవులు బైబిలును లోతుగా చదువ వలసియున్నది.

యేసు మేకను గుర్తించుటను గూర్చి మనము యేమిచెప్పగలము? క్రైస్తవులందరు ఒక్క సంగతిని మాత్రము చెప్పగలరు. నేను మేకను కాను అని. ఇక్కడ మనము గమనించవలసిన సత్యము యేమైయున్నదనగా మేకలను గుర్తించుటకు ఆయన గొఱ్ఱెలను గుర్తించుట కొరకైన అదే పద్ధతిని ఉపయోగించెను. అది ఆయనను మనము సేవించుట లేదా సేవించకపోవుట అను రీతిని గూర్చినదైయున్నది. ఆయనను సేవించుటకు యేసు నియమమును తిరస్కరించిన ప్రజల ఆయనకు సేవ చేయాలని మనము ఎదురుచూడకూదదు, ఆయన కూడ ఎదరు చూడడు, ఆయన ఇతర ఉపమానముల నుండి దీనిని అర్థము చేసుకొంటిమి. ఫలితముగా, యేసు మేకలుగా గుర్తించిన ప్రజలు దేవునియందు విశ్వాసముంచినవారై యున్నారు. ఒకవిధముగా మేము ఆయనను సేవించితిమని భావించిన వారైయున్నారు వారు. నేడు, కొన్ని మేకలు తన స్వరక్తముతో ఆయన కొనిన క్రీస్తు సంఘము యొక్క సభ్యులై యుండ వచ్చును. మనలను మనము పరీక్షించుకొందుము మరియు మన యొక్క నిజమైన గుర్తింపును తెలసికొందుము (2 కొరింథి 13:5). మానవాళి కొరకైన నిత్యనివాస స్థానములు కేవలము రెండు మాత్రమే కలవు: "వీరు నిత్య శిక్షకును నీతిమంతులు నిత్యజీవమునకును పోవుదురు." (మత్తయి 25:46).

## చర్చించుట కొరకైన ప్రశ్నలు

1. పెండ్లి కుమారుడు రాకపూర్వము యేమి సంభవించును? ప్రతి క్రైస్తవుడు అలంకరించుకొను సరియైన అలంకరణను గూర్చి వివరించుము?
2. తమ్మును తాము ఒకరికొకరు అలంకరించుకొనుటలో క్రీస్తు శరీరమునందలి సభ్యులు సహాయము చేసుకొను ఒక పద్ధతిని పేర్కొనుము?
3. సంఘము క్రీస్తు శరీరముగా పనిచేయుటకు సంబంధించిన ఈ పాఠము యొక్క పేరును గూర్చిన ఆలోచన యేమైయున్నది?
4. సంఘము నందు వివిధమైన బలహీనమైన స్థాయిలలో సహాయముచేయుట కొరకు దేవుడు ఎట్లు యేర్పాటుచేసెను.
5. సంఘము యొక్క విద్యా కార్యక్రమము దేవుడు మానవాళిని సృజించిన రీతిలో ఎట్టిరీతిగా సంబంధము కలిగియున్నది?
6. తీర్పుదినమునకు సంబంధించి కృపాబోధలు సిలువను ఎట్లు ఆధారము చేసుకొనియున్నవి?

7. క్రైస్తవుని యొక్క తీర్పునందు, ఎట్లు మనము సొంతసామర్థ్యము + తలాంతులు = సంపాద్యము (OA + T = G) అను సమీకరణమునందు కృపను మరియు దయను ఎట్లు కనుగొందుము?
8. తీర్పు యొక్క అధికారపూర్వకమైన దృశ్యము మరియు ఉపమానము రీతిగానున్న మన పాఠమునందలి భాగములు పేర్కొనుము?
9. ఇతరుల అవసరతలలో సహాయము చేయు అంశమును "మేము ఎప్పుడు చేసితిమి" అను ప్రశ్న తీర్పుతీర్చు అంశమును ఎట్లు ప్రభావితము చేసెను?
10. ఆయనను సేవించుటకు సంబంధించి మన తీర్పునందు ఎట్లు యేసు గొఱ్ఱెను గుర్తించును అని మనము అర్థము చేసుకొనుటకు మూడవభాగము నందలి మన పాఠముల నుండి మనము యేమి నేర్చుకొంటిమి?